**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 329 | ఆదివారం 06-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## రాష్ట్రంలో పెరిగిన డెంగీ కేసులు

### ప్లేట్‌లెట్స్ పేరిట దోపిడీ చేస్తే కఠిన చర్యలు: దామోదర

**హైదరాబాద్, జూలై 5:** తెలంగాణలో డెంగీ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువ కేసులు నమోదయ్యే జిల్లాల్లో అధికారులు పర్యటించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై ప్రతి సోమవారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. శనివారం ఆరోగ్యశ్రీ కార్యాలయం లో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో డెంగీ కేసులు గతఏడాది కంటే పెరుగుతున్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల జిల్లాల్లో కేసులు పెరిగినట్లు ప్రజారోగ్య విభాగం మంత్రికి నివేదించింది. డెంగీ, ప్లేట్‌లెట్స్ పేరిట దోపిడికి పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులపై తీవ్రమైన చర్యలు ఉంటాయని మంత్రి దామోదర ఈ సందర్భంగా హెచ్చరించారు. డెంగీ కేసులు ఎక్కువగా నమోదవుతున్న జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్‌లో యాంటీ లార్వల్ ఆపరేషన్‌ను విస్తృతం చేయాలన్నారు. వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉన్న జీహెచ్ఎంసీ జోన్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై కలెక్టర్లతో రివ్యూ చేయాలని హెల్త్ సెక్రటరీకి మంత్రి సూచించారు.




# న్యాయమంటే శిక్షలే కాదు..

# బాధితులకు భరోసా

### లైంగిక దాడుల బాధిత పిల్లలకు న్యాయం, గౌరవంతోపాటు బాల్యాన్నీ తిరిగివ్వాలి

- ఆ చిన్నారులకు అన్ని దశల్లో సర్కారు అండగా ఉంటుంది
- చైల్డ్ పోర్నోగ్రఫీ విషయంలో అత్యంత కఠినంగా ఉండండి
- లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత సదస్సులో సీఎం
- బాలల భద్రత జాతీయ బాధ్యత : సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్
- పోక్సో నిందితుల్లో 98 మంది కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగుపొరుగే: జస్టిస్ సుజోయ్ పాల్

**హైదరాబాద్, జూలై 5:** "న్యాయమంటే కేవలం శిక్షలు విధించడమే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించడం. లైంగిక దాడుల బాధిత చిన్నారులకు అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకోవడమే కాదు.. వారు తమ బాల్యాన్ని తిరిగి పొందడానికి అందరూ ప్రయత్నించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పిల్లలు, మహిళల రక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు.

సోషల్ మీడియా విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, దానిని దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపాల్సిన అవసరం లేదని, దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. లైంగిక దాడులకు గురైన చిన్నారుల రక్షణ, భద్రత విషయమై శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో సదస్సు జరిగింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి, నల్సార్ అధ్యక్షుడు జస్టిస్ సూర్యకాంత్ ప్రారంభించిన ఈ సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైంగిక దాడుల బాధితులైన చిన్నారులకు అన్ని దశల్లో అండగా ఉంటామని, వారి బాల్యాన్ని మళ్లీ వారికి అందించడానికి అన్ని శాఖల సిబ్బంది మానవతా దృక్పథంతో పని చేయాలని కోరారు. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, ఇతర భాగస్వామ్య సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "న్యాయం అనేది కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ చిన్నారులకు అందాలి. పోలీసు స్టేషన్ నుంచి బాలల సంక్షేమ కేంద్రాల వరకు అన్నిచోట్ల పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలి. బాలికలు, మహిళల రక్షణ కోసం ఇప్పటికే తెలంగాణలో



భరోసా ప్రాజెక్టు అమల్లో ఉంది. దీనికి అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ, వైద్య, కౌన్సెలింగ్ సేవలూ అందిస్తున్నాం" అని వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న భరోసా కేంద్రం చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిందని, ఈ సేవలను అందిస్తున్న మొద టి రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోందని తెలిపారు. లైంగిక దాడులకు సంబంధించిన కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా ఆయా చిన్నారులకు సంపూర్ణ రక్షణ కల్పించి, వారిలో విశ్వాసాన్ని పెంపొందించి మళ్లీ సాధారణ జీవితానికి అలవాటు పడేలా ఈ కేంద్రాలు అన్ని రకాల చర్యలూ తీసుకుంటున్నాయని తెలిపారు.

# దేశ రక్షణ మరింత బలోపేతం

- సిద్ధమవుతున్న 12 హైపర్‌సోనిక్ మిసైళ్లు.. అభివృద్ధి చేస్తున్న డీఆర్‌డీవో
- ఇప్పటికే విజయవంతంగా పరీక్షలు
- 2030 కల్లా మోహరించేలా చర్యలు
- దాడి చేసే మిసైళ్లతో పాటు రక్షణ వ్యవస్థ కూడా..
- స్క్రామ్‌జెట్ ఇంజిన్‌తో అగ్రదేశాల సరసన
- వేగంగా రూపొందుతున్న ఆయుధాలు




న్యూఢిల్లీ, జూలై 5: అత్యాధునిక ఆయుధాలతో దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి భారత్ సిద్ధమవుతోంది. డీఆర్‌డీవో ఆధ్వర్యంలో వివిధ రకాల 12 హైపర్‌సోనిక్ మిసైళ్లు రెడీ అవుతున్నాయి. దాడి చేయడం, రక్షణ సామర్థ్యాలపై దృష్టి పెట్టడం లక్ష్యంగా ఈ హైపర్‌సోనిక్ మిసైల్ టెక్నాలజీని వేగంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టు విష్ణులో ఈ మిసైళ్ల తయారీని ప్రధానంగా చేపట్టారు. వీటితో పాటు మరిన్ని అత్యాధునిక ఆయుధాలను కూడా అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో ఓ హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికిల్ (హెచ్‌జీవీ), హైపర్‌సోనిక్ క్రూజ్ మిసైల్స్, హైపర్‌సోనిక్ మిసైల్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయడంలో ప్రధాన లక్ష్యం.. అత్యంత వేగవంతమైన దాడి సామర్థ్యాలలో స్వావలంభన సాధించడం, అలాగే ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానం వాడే శత్రువులను ఎదుర్కోవడానికి బలమైన రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయడం అని నిపుణులు చెబుతున్నారు. 2024 నవంబరులో డీఆర్‌డీవో తొలి హైపర్‌సోనిక్ మిసైల్ పరీక్షను నిర్వహించడం ఓ మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. దేశీయ స్క్రామ్‌జెట్ ఇంజిన్ అభివృద్ధిలో ఇదో ఘన విజయంగా నిలిచింది. దీంతో స్క్రామ్‌జెట్ హైపర్‌సోనిక్ వ్యవస్థలను అభివృద్ధి చేసిన అమెరికా, రష్యా, చైనా సరసన భారత్ నిలిచింది. దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్ సామర్థ్యం ఉన్న శక్తిమంతమైన దేశాల్లో మనదేశం ఒకటిగా నిలిచింది. మాక్ 5 (ధ్వని కన్నా ఐదు రెట్లు వేగం) కన్నా ఎక్కువ వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న ఆయుధాలను హైపర్‌సోనిక్‌గా పేర్కొంటారు. ప్రస్తుతానికి ఇలాంటి హైస్పీడ్ క్రూయిజ్ మిసైళ్లను అడ్డుకునే రక్షణ వ్యవస్థ ఏదీ ప్రపంచంలో లేదు. అలాంటి అత్యాధునిక 12 హైపర్‌సోనిక్ ఆయుధాలను ఆర్మీ, నేవీ, వాయుసేన కోసం డీఆర్‌డీవో అభివృద్ధి చేస్తోంది. దీనిలో మొట్టమొదటగా ఎక్స్‌టెండెడ్ ట్రాజెక్టరీ లాంగ్ రేంజ్ హైపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్(ఈటీ-ఎల్‌డీహెచ్‌సీఎం)ను ప్రాజెక్టు విష్ణులో భాగంగా రూపొందిస్తున్నారు. స్క్రామ్‌జెట్ ఇంజిన్‌తో మాక్ 8 స్పీడ్‌ను అందుకునేలా దీనికి రూపకల్పన చేశారు. 2,500 కిలోమీటర్ల వరకు ఉన్న పరిధిలోని లక్ష్యాలను ఇది ఛేదించగలదని చెబుతున్నారు. 2030 కల్లా దీనిని సాయుధ బలగాల అమ్ములపొదిలో ప్రవేశపెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక మరో ప్రధానమైన ఆయుధం హెచ్‌జీవీ. స్క్రామ్‌జెట్ ఇంజిన్‌తో రూపొందించిన ఈ మిసైల్‌ను నవంబరు 2024లో డీఆర్‌డీవో పరీక్షించింది. యుద్ధనౌకలపై దాడి చేసేందుకు రూపొందించిన ఈ మిసైల్ రేంజ్ 1,500 కిలోమీటర్లు. 2030 కల్లా దీనిని కూడా ప్రవేశపెట్టనున్నారు.



# 8న ప్రెస్‌క్లబ్‌కు వస్తా..

## ఎమ్మెల్యేలతో కలిసి రా

- రైతులకు ఎవరేం చేశారో చర్చించడానికి రెడీ - నీ స్థాయికి నేను చాలు.. కేసీఆర్ అవసరం లేదు
- మా హయాంలో పూర్తయిన నియామకాలను - నీవని చెప్పుకోవడానికి సిగ్గు లేదా?: కేటీఆర్

**హైదరాబాద్, జూలై 5:**
"వందా.. వాని బొందా..!? 100 అసెంబ్లీ సీట్లు రావాలంటే ప్రజలు ఓటెయ్యాలి. రేవంత్‌కు ఎవరు ఓటేస్తారు? ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయనందుకు దళితులు, గిరిజనులు ఓట్లేయాలా? రూ.4000 పింఛను ఇవ్వనందుకు ముసలివాళ్లు ఓట్లేయాలా? రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వనందుకు నిరుద్యోగులు ఓట్లేయాలా? నెలకు రూ.2500 ఇవ్వనందుకు ఆడబిడ్డలు ఓటు వేయాలా? రైతు బంధు ఎగ్గొట్టినందుకు రైతులు ఓట్లు వేయాలా? చచ్చిపోతున్న ఆటో డ్రైవర్లు నీకు ఓటు వేయాలా?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో శనివారం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "రైతులకు ఎవరెవరు ఏం చేశారో చర్చిద్దామన్న రేవంత్ రెడ్డి చాలెంజ్‌ను స్వీకరిస్తున్నా. రేవంత్‌కు 72 గంటల ప్రిపరేషన్ టైం ఇస్తున్నా. 8న ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ వస్తా. నీవు కూడా నీ ఎమ్మెల్యేలతో కలిసి రా.. మీడియా ముందే చర్చిద్దాం" అని సవాలు విసిరారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాను సరిపోతానని అన్నారు.

## గల్లీ లీడర్‌లా ఖర్గే వ్యాఖ్యలు: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 5:**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు ఢిల్లీ లీడర్‌లా కాకుండా గల్లీ లీడర్‌లా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. బీజేపీపై ఆయన చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తన స్థాయి మరచి ఖర్గే విమర్శలు చేశారని మండిపడ్డారు. 80 ఏళ్ల వయస్సు గల ఖర్గే ఈ స్థాయికి దిగజారుతారని ఎవరూ ఊహించలేదు. 'ఈ వ్యాఖ్యలు మీ సొంతమా? లేక ఎవరైనా ఇచ్చిన స్క్రిప్టు చదివారా?' అని ఖర్గేను ప్రశ్నించారు. కాంగ్రెస్ చేసిన పాపం వల్లే పీవోకే పాక్ పరమైందని ఆరోపించారు. వరుస వైఫల్యాలతో కాంగ్రెసలో అసహనం నెలకొంద న్నారు. రాజ్యాంగ పీఠికలోని సెక్యులర్, సోషలిస్టు పదాల విషయంలోనూ ఖర్గే ప్రజలను తప్పుదోవ పట్టించారని శనివారం ఒక ప్రకటనలో కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# మళ్లీ ఏకమైన ఠాక్రే సోదరులు

- మరాఠీ విజయోత్సవ వేడుకల్లోవేదిక పంచుకున్న ఉద్ధవ్, రాజ్
- మహారాష్ట్రపై హిందీని రుద్దితే సహించబోమంటూ కేంద్రంపై తీవ్రస్వరం

ముంబై, జూలై 5 : మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఠాక్రే సోదరులు (సోదరుల కుమారులు) ఉద్ధవ్, రాజ్ తొలిసారి ఒకే వేదికను పంచుకున్నారు. మరాఠీ భాష అస్థిత్వం కోసం ఐక్యమవుతామని, ముంబై, మహారాష్ట్రలను చేజిక్కించుకుంటామని ఇరువురు నేతలూ ప్రతినబూనారు.



ప్రాథమిక పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేసిన త్రిభాషా సూత్ర విధానాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ సందర్భంగా శనివారం ముంబైలోని వర్లీలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం), మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన 'ఆవాజ్ మరాఠీచా' పేరిట విజయోత్సవ సభ నిర్వహించాయి. కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిన సభలో ఈ పార్టీల తరఫున ఉద్ధవ్, రాజ్ వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ కలయికపై వస్తున్న అనుమానాలను తొలగించేందుకు ఉద్ధవ్ ఠాక్రే ప్రయత్నించారు. "బృహత్ ముంబై కార్పొరేషన్ (బీఎమ్‌సీ) ఎన్నికల వరకైనా మేమిద్దరం కలిసి సాగుతామో లేదోనని అనేకమందికి అనుమానాలు ఉన్నాయి. మేమిక్కడ మరాఠీ కోసం ఉన్నాం. మరాఠీ కోసమే కలిసి ఉంటాం." అని తెలిపారు. మరో అడుగు ముందుకేస్తూ...ముంబై స్థానిక సంస్థల ఎన్నికలను, మహారాష్ట్రను కూడా మేం గెలుచుకుంటామని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు. బీఎమ్‌సీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో లేక వచ్చే ఏడాది మొదట్లో జరగొచ్చునని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాలు కీలక మలుపు తిరగనున్నాయనే సంకేతం అందించాయి. రాజ్ ఠాక్రే కూడా సుమారుగా అదే సూచనను తన ప్రసంగంలో చేశారు. "మా ఇద్దరిని బాలాసాహెబ్ కలపలేకపోయారు. కానీ, ఆ పని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ చేయగలిగారు" అని రాజ్ అనడంతో సభ నవ్వుల జల్లులతో నిండిపోయింది.

# మావోయిస్టు అంటే మనవాడే

- అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు ..!! అప్త్రాల్ అమిత్ షా నువ్వు కమ్యూనిజాన్ని లేకుండా చేయగలవా...!!
- ర్ర జెండా పట్టుకున్న ప్రతి వాడు మన వాడే, ... వేరు వేరుగా ఉన్న ఎర్రజెండాలు అన్ని కలిసే రోజు రావాలి..
- ఎర్రకోట పై ఎర్రజెండా ఎగరాలి...మానుకోట మరో ఎర్రకోటగా మారాలి,
- ప్రజలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది, - ఖమ్మం లో డిసెంబర్ 26 న 100 సంవత్సరాల పండుగ,
- కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు,





**తొవ్వ న్యూస్ ప్రతినిధి కురవి జూలై 5,**
మావోయిస్టు అంటే మనవాడే.. అని అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు ..!! అప్త్రాల్ అమిత్ షా నువ్వు కమ్యూనిజాన్ని లేకుండా చేయగలవా...!!అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనమనేని సాంబశివరావు సంచలన వాక్యాలు చేశారు శనివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాద్ జిల్లా మూడవ మహాసభలను ఘనంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అధ్యక్షతన మహా సభ నిర్వహించారు . ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ పుట్టింది మనుషుల కోసమేనని మనుషులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని అన్నారు. నంబాల కేశవరావును అమిత్ షా అన్యాయంగా చంపారని .., ప్రజలంతా కమ్యూనిస్టులు బ్రతకాలని కోరుకుంటున్నారన్నారు ..! అధికారం ఉన్న లేకున్నా కమ్యూనిస్టు లు ప్రజలకోసం పోరాడుతారని పాలకులు తప్పు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు పదవులు మాకు ముఖ్యం కాదు..., మమ్మల్ని, ప్రజల్ని కాదనుకొని బిఆర్ఎస్ ఫాంహౌస్ కు పోయింది.., ప్రజలకు నష్టం చేస్తే రేపు కాంగ్రెస్ గతైనా అంతే..!! రాబోవు రోజుల్లో మానుకోట మరో ఎర్రకోటగా మారాలని అన్నారు. ఎర్రజెండా పట్టిన ప్రతివాడు మనవాడే అని ఎర్రజెండాలన్నీ ఒక్క జెండా కిందికే రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ రోజు త్వరలోనే వస్తుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులను పురిటిలోనే చంపాలని చూసిన కంసుని లాంటి బూర్జువాలు, పెత్తందారులు, కార్పొరేట్ శక్తులు, ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు. కమ్యూనిజం సజీవంగా శాశ్వతంగా బలోపేతంగా ఉందని అన్నారు. నంబాల కేశవరావు ని అమిత్ షా పోలీసులు మిలటరీ బలగాలు గ్రేహౌండ్ పోలీసులతో చంపించారు. దానికి ప్రతిఫలం అనుభవించక తప్పదు అని ఆయన హెచ్చరించారు. ప్రపంచ దేశాల్లోని ప్రజలందరూ కమ్యూనిజం కమ్యూనిస్టులు బతకాలని జీవించాలని నాలుగు కాలాలపాటు ఈ సమాజం ఉన్నంతపాటు కమ్యూనిస్టులు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రజల ఆశీర్వాదం ఉంటే భూమి ఆకాశం ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని ఆయన అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా కమ్యూనిస్టులు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటారని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్నాం కదా అని, ప్రభుత్వం తప్పు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. పదవులు కమ్యూనిస్టులకు కొత్త ఏం కాదు, టిఆర్ఎస్ కమ్యూనిస్టులను ప్రజలను కాదనుకొని ఫామ్ హౌస్ పరిమితం అయింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చెడు చేయాలని చూసిన నష్టం చేయాలని చూసిన రేపు కాంగ్రెస్ పరిస్థితి కూడా గాంధీభవన్ కి పరిమితం అవుతుందని ఆయన అన్నారు. వేరువేరుగా ఉన్న ఎర్రజెండాలన్నీ కలిసే రోజు రావాలి ఆరోజు వస్తుంది వచ్చినప్పుడు ఎర్రకోట పై ఎర్రజెండా ఎగరేస్తాం అని అన్నారు. పొత్తులు తాత్కాలికమే ప్రజలను పట్టించుకోకుండా విస్మరిస్తే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుంటే తెలంగాణ రాష్ట్రాన్ని దిగ్బంధించడానికి కూడా కమ్యూనిస్టులు వెనకాడరని ఆయన అన్నారు. సిపిఎం, సిపిఐ (యం ఎల్) తోపాటు ఎర్రజెండా పట్టుకున్న ప్రతి వాడు మన వాడే అన్నారు. అడాల్ఫ్ హిట్లర్ వల్లే కాలేదు. కమ్యూనిజాన్ని నువ్వు అంతం చేయగలవా అమిత్ షా అని ఆయన ప్రశ్నించారు. నంబాల కేశవరావు ను ఎలా చంపించావో నీకు అలానే ఏదో ఒక రోజు వస్తుంది అని ఆయన అమిత్ షాను హెచ్చరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దన్న పాత్ర పోషిస్తుంది కమ్యూనిస్టులు అందర్నీ ఏకం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. 1951 వ సంవత్సరం వరకు కమ్యూనిస్టులు సాయిధ పోరాటం చేశాం పరిస్థితులను బట్టి ఆయుధాలను జమ్మి చెట్టు మీద పెట్టాం. ఆయుధాలను తీసే అవసరం రాకూడదు అని అనుకుంటున్నాము. వస్తే మాత్రం తీయకుండా ఉండలేము అని ఆయన అన్నారు. మావోయిస్టులు కూడా ఆ దశగా ఆలోచన చేయాలని కోరుతున్నా. ప్రజలకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం లో భారత కమ్యూనిస్టు పార్టీ నూరువ పుట్టినరోజు పండుగ కార్యక్రమాన్ని లక్షలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలతోటి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభకు తరలివచ్చిన కామ్రేడ్లందరూ డిసెంబర్ లో జరగబోయే నూరవ పుట్టినరోజు పండుగకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు. కంట్రోల్ రూమ్ కమిటీ నెంబర్ తమ్మెర విశ్వేశ్వరరావు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి. కట్టబోయిన శ్రీనివాసరావు. మండల కార్యదర్శి కరణం రాజన్న. జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు. కొరవి టౌన్ కార్యదర్శి తురక రమేష్. పెరుగు కుమార్. పాండురంగా చారి. వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పంజాల రమేష్. కన్నె వెంకన్న. బుర్ర సమ్మయ్య. దూది కట్ల సారయ్య. బుడమ వెంకన్న. వివిధ మండలాల కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## డీజిల్ ఆధాజేసిన డ్రైవర్లను అభినంధించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూలై, 05:**
శనివారంరోజున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లో ఇందనం పొదుపు చేసి బెస్ట్ కేఎంపిఎల్ అవార్డు పొందిన డ్రైవర్లు అశోక్ రెడ్డి, పీవి రావ్ లను మరియు, బెస్ట్ ఈ పీకే తీసుకువచ్చిన కండక్టర్ యాదగిరి లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ గారు శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ సూపర్ వైజర్ నారాయణ, ఆఫీస్ స్టాఫ్ శ్రీనివాస్, ఏఎంఎఫ్ దత్తం, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, రవీందర్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మరోమారు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా మేరుగు. మోహన్



**తొవ్వ, ప్రతినిధి, నర్సంపేట్, జూలై, 05:**
నర్సంపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా మేరుగు. మోహన్ ఎన్నికయ్యారు. శనివారం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడి పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గతేడాది అధ్యక్షులుగా ఉన్న మేరుగు. మోహన్ మరోమారు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ భాద్యులు తెలిపారు. కొత్త కమిటీ సభ్యులు. 1. మేరుగు. మోహన్ , అధ్యక్షులు2. ఆకారపు స్వామి , ఉపాధ్యక్షులు 3. సౌడారపు. మధు, ప్రధాన కార్యదర్శి4. సంగినేని. ప్రశాంత్ , సహాయ కార్యదర్శి5. ఎర్రబెల్లి. విద్యా సాగర్ , కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పారశాలలలో పదవ తరగతి విద్యార్థుల ప్రభంజనం




**తొవ్వ, కేసముద్రం, జూలై 05:** శనివారం ప్రకటించిన త్రిబుల్ ఐటీ సీట్లలో కేసముద్రం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సీట్లు లభించినట్లు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన ఐఐఐటి సీట్లు సాధించిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందనడానికి మా విద్యార్థులకు లభించిన సీట్లే ఉదాహరణగా చెప్పవచ్చున్నారు.కల్వల మోడల్ స్కూల్ కు చెందిన 5 మంది విద్యార్థులు కొణతం మనస్విని, స్వాతి, ధరణి, మహేష్, సాత్విక్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలకు చెందిన 3 విద్యార్థులు కడారి తేజస్విని, యాసారపు వెన్నెల, గూబ శివాణి.జిల్లా పరిషత్ పెనుగొండ పాఠశాలకు చెందిన 2 విద్యార్థులు సి.హెచ్. స్నేహ, ఎస్.కె. చాంద్ సలాం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన 1 విద్యార్థి రాపోలు సంతు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ కు చెందిన 1 విద్యార్థి గుండెల యశ్వంత్ లు త్రిబుల్ ఐటీ సీట్లకు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు.

# నారాయణపురంలో కొనసాగుతున్న రైతుల దీక్షలు



**తొవ్వ,కేసముద్రం, జూలై 05:**
ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం తమ వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారాయణపురం గ్రామంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి ఐదు రోజులకు చేరింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని, పాలకులు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇవ్వడం తప్ప పనిలో మాత్రం ఫలితం లేకపోయిందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేక మా గ్రామంలోని రైతులకు ,రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని, తక్షణమే పాలకులు స్పందించి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.2025 ఫిబ్రవరి, మార్చి నెలలో ఎంజాయ్ మెంట్ సర్వే లిస్టును నేటి వరకు ప్రచురించలేదని, టి ఎం 33 కింద 145 దరఖాస్తులు సుమారు 400 ఎకరాలు 2022 నుండి దరఖాస్తులు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పెండింగ్ ఉన్న, ఎంజాయ్ మెంట్ సర్వేలో లేని రైతుల పేర్లు దాదాపు 80 ఎకరాలు భూమి రెవెన్యూ రికార్డులో నమోదు చేశారని,తొలగించాలని రెండు సంవత్సరాల నుండి అధికారులకు మొరపెట్టుకున్న పట్టించు కోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తర్వాత జీవో నెంబర్ 94 ఇచ్చిన సుమారు 90 ఎకరాలు రైతు పేరు తండ్రి పేరు అడవిగానే ఉందని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంవీడి రైతులకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎడవెల్లి వెంకట్ రెడ్డి ,మిరియాల నరసింహారెడ్డి, మిరియాల యాకుబ్ రెడ్డి, మణికంఠ చుక్కారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, కొయ్యగూరి రాంరెడ్డి,నెలకుర్తి వెంకట్ రెడ్డి, ధరావత్ గోలు, ధరావత్ రమేష్, హేమ్లా, అచ్చాలి, పద్మ ,సులోచన, కైక తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**ఈనెల 8న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**సభా ప్రాంగణంకు జన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి ప్రాంగణంగా నామకరణం**



**తొవ్వ ,కేసముద్రం, జూలై 05:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని , కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఈనెల 8న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లు బహిరంగ సభకు హాజరవుతారని అన్నారు. ఈ మేరకు శనివారం బహిరంగ సభ ఏర్పాట్లను హెలి ప్యాడ్ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కేసముద్రం పట్టణాన్ని రెండవ అతిపెద్ద పట్టణంగా తీర్చిదిద్దడానికి సీఎం రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన కృషితో కేసముద్రం సుమారు రూ.400 కోట్లు 133/11 ,33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు వంద పడకల ఆసుపత్రి పట్టణంలో రెండు రోడ్ల విస్తరణ ఆదర్శనగర్ ,ఎర్రగడ్డ కాలనీ ,బ్రహ్మంగారి తండ, బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని ఈ పనుల శంకుస్థాపనకు ఈనెల 8న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పుడైనా రావచ్చని గ్రామాలలో ప్రజలు సిద్ధంగా ఉండాలని మానుకోట నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపొందే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .సభ ప్రాంగణానికి జన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి ప్రాంగణం అనే నామకరణం చేయబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఆర్టిఏ నెంబర్ రావుల మురళి, మాజీ పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, బండారు వెంకన్న, సురేందర్, బానోత్ చిన్న వెంకన్న, ఘణపురం అంజయ్య, వసంతరావు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి ముత్తయ్య ఆశయాలకై ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం

**- సిపిఎం రాష్ట్ర నేతలు రాములు, బిక్షమయ్య**

**- మేచరాజుపల్లి లో పెద్దపెల్లి సిపిఎం జిల్లాకార్యదర్శి ఏల్తూరి యాకయ్య తండ్రి ముత్తయ్య సంస్మరణ సభ**




**తొవ్వ, నెల్లికుదురు, జులై05**
అమరజీవి ముత్తయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర నేతలు జి రాములు, బొజ్జా బిక్షమయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని మేచరాజు పల్లి గ్రామంలో పెద్దపల్లి సిపిఎం జిల్లా కార్యదర్శి యాకయ్య తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా దశదినకర్మను పురస్కరించుకొని సంస్మరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు అధ్యక్షతన జరిగిన సభలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి వారు ముత్తయ్య చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముత్తయ్య కుమారుడు పెద్దపెల్లి సిపిఎం జిల్లా కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తున్న వెల్తూరి యాకయ్య తను చేసే పోరాటాలకు తన కుటుంబ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పోరాటాలలో ముందుండడా నికి తమ వంతు అండదండలు ఇస్తూ ఉండేవారు అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం చేస్తున్న అనేక పోరాటాలలో తనకు స్ఫూర్తినిస్తూ ఉండేవారని కొనియాడారు దేశంలో రోజురోజుకు మత విద్వేషాలు పెరిగిపోతున్నాయని మతకలహాలు సృష్టిస్తున్నారని అలాంటి పోరాటాలకు ప్రజలు కార్మికులు కర్షకులు రైతులు ప్రజాపోరాటాల్లో ఉండాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందుసాయిలు మహబూబాబాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న సూర్ణపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ నెల్లికుదురు మండల సినియర్ నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్ తొర్రూరు మండల కార్యదర్శి యాకుబ్ కేసముద్రం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న నాయకులు పుల్లయ్య యాకయ్య గ్రామ ప్రజలు బందువులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని కలిసిన యాప సీతయ్య, తుమ్మల శ్రీనివాస్ రావు.



**బయ్యారం,తోవ్వ,జులై 5.**
బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రారావును రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య, బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా రామచంద్రరావుకు పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన రామచందర్ రావు సేవలను పార్టీ గుర్తించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ని చేయడం సంతోష కరమైన విషయమన్నారు .రావ ుచంద్ర రావు నియామకంతో పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్తేజం కలిగిందన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలో అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని యాప సీతయ్య, తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో

**- బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలి**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**- రైల్ రోకోకు భీం ఆర్మీ మద్దతు - ఎమ్మెల్సీ కవితను కలిసి సంఘీభావం ప్రకటించిన నాయకులు**



**తొవ్వ డెస్క్ హైదరాబాద్ ,జులై 04:**
ఢిల్లీ పాలకులు దిగివచ్చేలా రైల్ రోకో నిర్వహిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన ఈ ఉద్యమంలో పౌర సమాజం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న తలపెట్టిన రైల్ రోకోకు భీం ఆర్మీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. భీం ఆర్మీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆయాజ్ ఆధ్వర్యంలో నాయకులు బంజారాహిల్స్ లోని నివాసంలో ఎమ్మెల్సీ కవితతో సమావేశమయ్యారు. రైల్ రోకోకు భీం ఆర్మీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ మద్దతు ప్రకటించారని తెలిపారు. రైల్ రోకోలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించడంతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ఒక్కటే మార్గమన్నారు. రిజర్వేషన్ల పెంపు బిల్లులను రాష్ట్ర శాసనసభ, శాసన మండలి ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెంపినా నెలల తరబడి పెండింగ్ లో పెట్టారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ప్రయత్నాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. రిజర్వేషన్లు కల్పించకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. కార్యక్రమంలో భీం ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, హన్మంతరావు, సురేశ్ కుమార్, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కూతురుకు అండగా ఎస్ వివి మిత్రబృందం



**తొవ్వ,కేసముద్రం,జూలై 05**
:కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్ వివి హైస్కూల్ నందు 1996-97లో SSC పూర్తి చేసుకున్న మిత్రులందరికీ తమతో పాటు చదివి అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన గాండ్ల అశోక్ కూతురు శివానికి విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. 2018లో గాండ్ల అశోక్ వెంకటగిరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అంతకుముందే అతని భార్య కూడా మృతి చెందడంతో వారి కుమార్తె శివాని చదివించే బాధ్యత పూర్తిగా మిత్రబృందం తీసుకున్నది. గత 6 సంవత్సరాలుగా ఆ అమ్మాయిని నర్సంపేటలోని వాళ్ళ అమ్మమ్మ ఇంటి నుండి ఒక ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నాము.ఈ విద్యా సంవత్సరం కూడా నర్సంపేట గీతాంజలి డిజీ స్కూల్లో చేర్పించి, స్కూల్ ఫీజు, వ్యాన్ ఫీజు ,నోట్ బుక్స్, మరియు తదితర వస్తువులకు సుమారు 40వేల రూపాయలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో అశోక్ మిత్రులు ఓమ సంతోష్, జలగం అనిల్, గురువు రాగి సోమనరసయ్య చారి పాల్గొన్నారు.

# బయ్యారంలో శ్రీ మహాలక్ష్మి సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి - గౌని ఐలయ్య



**బయ్యారం,తోవ్వ,జులై 5.**
బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు శ్రీ మహాలక్ష్మి సూపర్ మారెట్‌ను శనివారం సిపిఐ ఎంఎల్ పార్టీ మాజీ జడ్పీటీసీ గౌని ఐలయ్య ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బయ్యారంలో సూపర్ మార్కెట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ సూపర్ మార్కెట్ లో వినియోగదారులకు నాణ్యమైన సేవాలాందించాలనీ అన్నారు.ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని కోరారు.సూపర్ మార్కెట్ ప్రోప్రాయిటర్ పర్నె సందీప్ రెడ్డి మాట్లాడుతు కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల చంద్ర రెడ్డి,దేవి రెడ్డి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,శైలజ,సంకపల్లి నర్సిరెడ్డి,నంబూరి మధు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,వేం యాకుబ్ రెడ్డి,నరేందర్,అనిల్,బ్రహ్మాచారి,యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం

**-నానో యూరియా,నానో డీఏపీని వినియోగించి పంటలను సాగు చేయండి**

**-బయ్యారం వ్యవసాయ అధికారి రాంజీ**



**బయ్యారం,తోవ్వ,జులై 5.**
రైతులు ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసి లాభాలు పొందాలని,అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయ అధికారుల సలహాలు ,సూచనల మేరకు తమ పంటలు సాగు చేసుకోవాలని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో ఏజెన్సీ గ్రామాలైన రామచంద్రాపురం,సాంబా తండా, మిర్యాలపెం టలలోని సన ట్రేడర్స్,వాసవి ఫర్టిలైజర్,పేర్టిసైడ్స్,సత్య ఎంటర్‌ప్రైజెస్ ,షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎరువులు, విత్తనాల షాపులలో పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.రైతులకు ఎక్కువ సాగు భూమి ఉన్నవారికి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచాలని విచ్చలవిడిగా పురుగుమందులు, ఎరువులు వాడకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు తేజస్వి,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల రద్దు చేసేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర

## ఎమ్మెల్సీ కవిత



**తొవ్వ ,ప్రతినిధి ,జులై 04:** రాష్ట్రంలో రేషన్ కార్డులను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం లక్షల రేషన్ కార్డులు రద్దు చేయాలని కుట్రకు పూనుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని.. రేషన్ షాపుల ద్వారా జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు పంపిణీ చేసిందని, అయితే రాష్ట్ర వ్యాప్తంగా 7.24 లక్షల మంది రేషన్ కార్డుదారులు బియ్యం తీసు కోలేదని వార్తలు వస్తున్నాయన్నారు. ఆ కార్డులను రద్దు చేసే ప్రయత్నాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని ఆమె ఇవాళ ఎక్స్ వేదికగా ఆరోపించారు. అర్హులైన వారందరికీ కార్డులు ఇస్తామని, అవసరమైతే 30 లక్షల, 40 లక్షల కార్డులు ఇస్తామని ప్రకటనలు చేస్తూ ఉన్న కార్డుల ఏరివేతకు ప్రయత్నాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రేషన్ తీసుకోని వారికి మరోసారి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డులు రద్దు ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడొద్దు అన్నందుకు

# భర్తను గొంతు నులిమి చంపిన భార్య

**మృతదేహం స్వగ్రామానికి తరలింపు - కుటుంబ సభ్యుల అనుమానంతో పోలీసుల విచారణ**

**మద్యం మత్తులో ఉండగా హత్య చేశానన్న నిందితురాలు**



**తొవ్వ ,డెస్క్ , జులై 09:** మానవ సంబంధాలు మంటగలిసి పోతున్నాయి , మేడ్చల్ జిల్లా బాచుపల్లిలో దారుణం దిశ, కుత్బుల్లాపూర్: ప్రియుడి మోజులో భర్తను హత్య చేసి బంధువులను నమ్మించిన భార్య గుట్టును పోలీసులు రట్టు చేశారు. నారా యణపేట్ జిల్లాకు చెందిన అంజిల ప్ప (45), రాధ మేడ్చల్ జిల్లా బాచుపల్లిలోని ఓ కన్స్ట్రక్షన్ కంపెనీలో పనిచేస్తూ నివాసం ఉంటున్నారు. భార్య రాధ తరచు గా తన ప్రియుడితో ఫోన్లో మాట్లాడుతూ. ఉండడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగేవి. అయితే గత నెల 22వ తేదీన అంజలప్ప మద్యం సేవించి తన నివాసానికి వచ్చాడు. ఈ సమయంలో భార్యాభ ర్తల గొడవ జరిగింది. గమనించిన కాంట్రాక్టర్ వెంకటయ్య గొడవను ఆపేందుకు ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత మద్యం మత్తులో ఉన్న అంజలప్ప రాధ అదే రోజు రాత్రి 11:30 గంటల సమయంలో భర్త ఛాతిపై బలంగా కొట్టి గొంతు నులిమి హత్య చేసింది. మరుసటి రోజు తన భర్త మద్యం అతిగా సేవించి మృతి చెందినట్లు తోటి కార్మికులను నమ్మించి మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం నారాయణపేట్ జిల్లా రామకృష్ణయ్యపల్లి గ్రామానికి తరలించింది. అయితే మృతుడి గొంతుపై గాయాలను గమనించిన మృతు డి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు. చేయగా.. కేసు నమోదు చేసి హత్య జరిగిం ది హైదరాబాద్ నగర శివారులో కావ డంతో బాచుపల్లి పోలీస్ స్టేషన్కు కేసు బది లీ చేశారు. దీంతో బాచుపల్లి పోలీసులు రాధను అదుపులోకి తీసుకుని విచారించడంతో తానే హత్య చేసినట్లు ఒప్పుకుంది. నిందితురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్కు తరలించారు.

# మున్సిపాలిటీ పారిశుధ్యంపై శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి

**కమిషనర్‌తో పారిశుధ్యం పై ప్రత్యేక సమావేశం నిర్వహించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**



**తొవ్వ ,ప్రతినిధి ,జులై 04:** మున్సిపాలిటీ పారిశుధ్యం పై శానిటేషన్ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని మున్సిపల్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ శానిటేషన్ సిబ్బందికి సూచించారు . శనివారం కమిషనర్ తో మాట్లాడుతూ ఎక్కడైతే డెంగ్యూ పాజిటివ్ కేసు వచ్చిన వెంటనే ఫాగింగ్ చేయించాలని కోరినారు అలాగే పట్టణంలో కాలువలు శుభ్రపరిచి పెట్టిన చెత్తను వెంటనే తీసివేసే విధంగా చూడాలని కోరినారు అలాగే బ్రీడింగ్ ప్లేసెస్ అంటే మురికి గుంటలు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయించాలని తెలిపినారు అలాగే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆంటీ లార్వా ఆపరేషన్ తిమోపాస్ ను చెల్లించాలని సైడ్ కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ వేయించాలని మొన్న కలెక్టర్ మీటింగ్లో ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటది డెంగ్యూ కేసులను అదుపులోకి తీసుకోవాలని చర్చించడం జరిగినది లాస్ట్ ఇయర్ వచ్చిన కేసుల కంటే ఈసారి తక్కువగా వచ్చేలా చేయాలని వారి సిబ్బందితో మాట్లాడి మెడికల్ డిపార్ట్మెంట్ మున్సిపల్ డిపార్ట్మెంట్ కోపరేషన్ కోఆర్డినేషన్తో పట్టణాన్ని సుందరీకరిస్తూ ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడంలో ముందుండాలని కోరినారు వారు కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా కలిసి నడుద్దామని హామీ ఇవ్వడం జరిగింది జిల్లాలో ఇప్పటికీ 18 కేసులు మాత్రమే నమోదయాయని అన్ని కేసులకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఇకముందు కేసులు తక్కువయిలా చూద్దామని తెలియజేయడం జరిగింది. ఈరోజు జర్నలిస్ట్ కాలనీలో వచ్చిన డెంగ్యూ పాజిటివ్ కేసును సందర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు గారు .డాక్టర్ నర్మదా గారు సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్ గారు హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం గారు హెచ్ ఈ ఓ తోట శ్రీనివాస్ క్రాంతి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ గారు అలాగే హెల్త్ అసిస్టెంట్ పాక రాజేందర్ ఏఎన్ఎం దిన దయావతి ఆశాలు కళావతి విజయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జల్సా ముఠా అరెస్ట్

**పగటివేళ గస్తీ, రాత్రిళ్ళు దొంగతనం - ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ ఐపి ఎస్**




**తొవ్వ, ప్రతినిధి నర్సంపేట్, జూలై 05:** నర్సంపేట నియోజకవర్గంలో తాళం ఉన్న ఇళ్లు లక్ష్యంగా పెట్టుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముటను పోలీసులు అరెస్టు చేశారు. వీరిఅరెస్టుకు ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ ఐపీఎస్ నర్సంపేట పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. వీరితో సహా నర్సంపేట డివిజన్ సహా పర్వతగిరి మండలంలో 8 కేసులు నమోదైనట్లు వారు వెల్లడించారు. ఖానాపురం మండలానికి చెందిన పుల్లూరి రాజేష్ ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. చెడు అలవాట్లకు బానిసైనా ఏడుగురు యువకులు తాము చేసే చిన్న చితక పనులతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఒక ముఠాగా ఏర్పాటు ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో ఖానాపురం మండలానికి చెందిన పుల్లూరి రాజేష్, ఎండి సుభాని సహా నర్సంపేట మండలానికి చెందిన పి అశోక్ కుమార్, చిట్టి అక్షయ్, నీరు పెల్లి సాయి రామ్, మంకాల ఉదయ్, మలువాల విపిన్ లు ఉన్నారు. సులభంగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా వీరందరూ ఏకమయ్యారు. ప్రధాన సభ్యుడైన రాజేష్ కి చెందిన ఆటో, ఎఫ్ జెడ్ విపిన్ కి చెందిన స్కూటీపై పగటివేళ తిరుగుతూ తాళం వేసిన ఇండ్లను నిత్యం గుర్తించేవారు. రాత్రి సమయంలో అదును చూసి ఇంట్లోకి ప్రవేశించి బీరువ పగలగొట్టి దొంగతనాలకు పాల్పడేవారు. దొంగలించిన బంగారు నగలను తెలివిగా రాజేష్ పేరు మీద కొన్ని, సుభాని పేరు మీద నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డు వైపనగల ముత్తూట్ ఫైనాన్సులో కుదవబెట్టేవారు. వెండి నగలను గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సా చేసేవారు. వరుస దొంగతనాలతో అలర్ట్ అయిన నర్సంపేట పోలీసులు విచారణ చేపట్టారు. వీరిలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం విపిన్ అనే యువకుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరి దగ్గర నుండి బంగారం, వెండి నగలతో సహా ఒకటో, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక లాప్టాప్ తో సహా ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు 20 లక్షలు ఉన్నట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసులో ప్రతిభ కనిపించిన నర్సంపేట ఎస్ ఐ గూడా అరుణ్, కానిస్టేబుల్ రవి, నాగరాజు తో సహా ఇద్దరిని డిసిపి అభినందించారు.

## ఐఐఐటి ప్రవేశం సాధించిన

# కిష్టాపురం విద్యార్థిని ఇందిరా



**తొవ్వ,గార్ల జులై 05బీ** గిరిజన ప్రాంతమనుండి తన సత్తా చాటి ఐఐఐటీ లో సీటు పొందిన ఘనత మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలం పెద్ద కిష్టాపురం గ్రామములో చోటుచేసుకుంది. కిష్టాపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదిలో 546మార్కులు సాధించి విద్యమిద ప్రేమతో శ్రమించి బాసర లోని ఐఐఐటీ లో ప్రవేశం పొంది మండలనికే వన్నెలు తెచ్చింది భూక్య ఇందిరా. ఆమె పట్టుదలకు మండలంలోని పలు రాజకీయ నాయకులు, మండల ప్రజలు ప్రశంసలు కురిపించారు

## సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత

## అధ్యక్షతన మండల లీగల్ సెల్ సమావేశం



**యాదాద్రి జిల్లా:రామన్నపేట, తోవ్వ ప్రతినిధి: జూలై 05** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం, రామన్నపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన కమిటీ లీగల్ సెల్ సభ్యులతో శనివారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విద్య సంస్థలు, ఆశ్రమాలు, టెక్ కేర్ సెంటర్ లలో ఆకస్మికంగా సందర్శనలు ప్రణాళిక బద్దంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అన్నారు. ఈ సందర్శనలో సమస్యలు గుర్తించి, వాటికి పరిష్కార దిశగా రిపోర్టులు తయారు చేయాలన్నారు. ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య, కె.కల్పన, కొక సబిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే సమ్మె జయప్రదం కోసం

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**వ్యకాస నాయకులు జెల్లల పెంటయ్య**



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి : జులై 5** కార్మిక,రైతు,కూలీ వ్యతిరేక విధానాల అవలంబించే మోడీ ప్రభుత్వ మెడలు వంచేందుకే జూలై 9న దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో సకలజనులు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య,సిఐటియు మండల కన్వీనర్ గొరిగెసోములు పిలుపునిచ్చారు. శనివారం సమ్మెను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక రామన్నపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ దేశంలో పేదలు పెరిగేలా వ్యవహరిస్తున్నది. పెరుగుతున్న నిత్యావసర ధరల మూలంగా సామాన్య ప్రజలు జీవించే పరిస్థితి లేదు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదలకు ఉపాధిని దూరం చేస్తున్నది. కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వన ఉపేందర్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కల్లూరి నగేష్,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, డివైఎఫ్ఐ నాయకుడు గుండాల నరేష్, మునికుంట్ల లెనిన్, శానకొండ రామచంద్రం,వృత్తిదారుల సంఘం నాయకులు వేముల మల్లేశం, జనపాల లక్ష్మణ్, దేవరపల్లి బిక్షం రెడ్డి, నాయకులు రాసాల రమేష్ బుడ్డ ప్రసాద్ నాగరాజు, నాగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రుల పర్యటన

## ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం




**తొవ్వ ,ప్రతినిధి ,జులై 04:**
ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,శనివారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజనల్ అధికారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ, మంగళవారం రోజు మహబూబాబాద్ మండలం సొమ్లతండా, కేసముద్రం మండలాలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని, అతిథులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారికేడ్లు నిర్మించాలని, సభా ప్రాంగణంలో త్రాగునీరు సౌకర్యం, వైద్య శిబిరాలు, ఏర్పాటుచేసి, సానీటేషన్ చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని,సంబంధిత విభాగాలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, తొర్రూరు, మహబూబాబాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈఈ లు విద్యాసాగర్, భీమ్లా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

## జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్

**తొవ్వ, మహబూబాబాద్, జూలై.05**
ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్. సూచించారు శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో, జిల్లాలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్( సబ్ సెంటర్లు)ల ఆరోగ్య కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్ని సబ్ సెంటర్లో ఉన్న, రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ ముఖ్యంగా, జన ఆరోగ్య సమితి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ వివరాలు, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ శానిటేషన్ కమిటీ, రిజిస్టర్ లను తనిఖీ చేశారు.అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలాగా కృషి చేయాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు గ్రామీణ ప్రజలకు ప్రాథమికంగా అవసరమైన అన్ని వైద్య సేవలను సమర్ధవంతంగా అందిస్తున్నాయని, "ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేది ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించే కేంద్రంగా ఉండాలన్నారు ప్రజల ఆరోగ్య అవసరాలను ముందుగానే గుర్తించి, త్వరితగతిన స్పందించడమే మన లక్ష్యమని అందుకే %ర్రా% రిజిస్టర్ నుండి ల్యాబ్ పరీక్షల వరకు ప్రతి అంశంలో పారదర్శకత ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మానవ వనరుల వినియోగం, స్టాక్ నిర్వహణ, సేవల నాణ్యతను



మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఔషధాలు మరియు ల్యాబ్ పరీక్షలు సులభంగా లభిస్తున్నాయని ఆరోగ్య అవగాహన పెరుగుతుందని, రెఫరల్ వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందని, ప్రజల ఆరోగ్యానికి బలమైన పునాదులు వేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల లక్ష్యమని జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, ఏవో వసంత, డీడియం సోమిత్, రాజ్ కుమార్, క్వాలిటీ మేనేజర్ సురేష్, అరుణ్, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు




**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జులై 05**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూనియర్ కళాశాల బయట పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలన్నారు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరకు వస్తావున్న పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని ఆరోపించారు స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వక ఫీజులు కట్టాలని యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యార్థులు ఫీజులు కట్టలేక ప్రవేట్ కళాశాలలో చదవలేక డ్రాప్ అవుట్ అవుతున్న పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరిగింది లేకపోతే ఎస్ఎఫ్ఐగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్ నాయకులు చింటూ సాయి మనోజ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# డాక్టర్ జగదీశ్వర్‌కు స్టేట్ ఉత్తమ బెస్ట్ అవార్డు,

## 25 సంవత్సరాల కృషి ఫలితమే బెస్ట్ అవార్డు - మహబూబాబాద్ జిల్లాలోని బెస్ట్ అవార్డు అందుకున్న మొదటి డాక్టర్

**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జులై 5,**
మహబూబాద్ జిల్లా సీరోలు మండలంలోని మారుమూల తండాలో జన్మించి కాలినడకన స్కూలుకు వెళ్లి కష్టపడి చదివి అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర ఉత్తమ డాక్టర్ అవార్డు గవర్నర్ భవనంలో కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జగదీశ్వర్ కు అవార్డు రావడంతో జిల్లా ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం హైదరాబాదులో రాజ్ భవన్ లో రాజ్ భవన్ ప్రాంగణం లోని సంస్కృతి భవన్ లో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో మహబూబాద్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి (జి జి హెచ్) లో పనిచేస్తున్న సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ జగదీశ్వర్ కు స్టేట్ బెస్ట్ డాక్టర్ అవార్డు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ణు వి దేవ్ వర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన చేతుల మీదుగా అవార్డు అందుకోవటం చాలా ఆనందదాయకంగా ఉందని డాక్టర్ మధులత జగదీశ్వర్ తెలిపారు.



డాక్టర్స్ డే సందర్భంగా ఈ ఉత్తమ అవార్డు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. మెడికల్ సేవలలో భావంతో జిల్లా ప్రజలకు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ జగదీశ్వర్ కు ఈ అవార్డు వరించిందని తెలిపారు. మహబ ాబాబాద్ జిల్లాలో స్టేట్ బెస్ట్ అవార్డు వచ్చిన మొట్టమొదటి డాక్టర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి వీ ప్రసాద్. లైఫ్ నెంబర్ యుగంధర్ యాదవ్. ఎడిటర్ పారా ఉషా షేక్ అక్రమ్. తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాళ్లు అవమానించారని హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**తొవ్వ : 5 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా జాబితాపూర్‌కు చెందిన కాటిపెల్లి నిత్య(21) హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో ఉంటూ బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది.ఇటీవల నిత్యను చదువులో వెనుకబడ్డావంటూ స్నేహితురాళ్లు వైష్ణవి, సంజన అవమానించారు.దీంతో ఇంటికి వెళ్లిన నిత్య తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 2న గడ్డి మందు తాగింది.కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిత్య నిన్న కన్నుమూసింది.నిత్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వైష్ణవి, సంజనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# డాక్టర్ జగదీశ్వర్‌కు స్టేట్ ఉత్తమ బెస్ట్ అవార్డు,

**బి25 సంవత్సరాల కృషి ఫలితమే బెస్ట్ అవార్డు**

**బిమహబూబాబాద్ జిల్లాలోని బెస్ట్ అవార్డు అందుకున్న మొదటి డాక్టర్,**

**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి జులై 5,**



మహబూబాద్ జిల్లా సీరోలు మండలంలోని మారుమూల తండాలో జన్మించి కాలినడకన స్కూలుకు వెళ్లి కష్టపడి చదివి అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర ఉత్తమ డాక్టర్ అవార్డు గవర్నర్ భవనంలో కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ జగదీశ్వర్ కు అవార్డు రావడంతో జిల్లా ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం హైదరాబాదులో రాజ్ భవన్ లో రాజ్ భవన్ ప్రాంగణం లోని సంస్కృతి భవన్ లో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో మహబూబాద్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి (జి జి హెచ్) లో పనిచేస్తున్న సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ జగదీశ్వర్ కు స్టేట్ బెస్ట్ డాక్టర్ అవార్డు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ణు వి దేవ్ వర్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన చేతుల మీదుగా అవార్డు అందుకోవటం చాలా ఆనందదాయకంగా ఉందని డాక్టర్ మధులత జగదీశ్వర్ తెలిపారు. డాక్టర్స్ దే సందర్భంగా ఈ ఉత్తమ అవార్డు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. మెడికల్ సేవలలో భావంతో జిల్లా ప్రజలకు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ జగదీశ్వర్ కు ఈ అవార్డు వరించిందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో స్టేట్ బెస్ట్ అవార్డు వచ్చిన మొట్టమొదటి డాక్టర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పి వీ ప్రసాద్. లైఫ్ నెంబర్ యుగంధర్ యాదవ్. ఎడిటర్ పారా ఉషా షేక్ అక్రమ్. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామా పంచాయతీ సెక్రటరి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**తొవ్వ ,ప్రతినిధి జులై 07:**



తెలంగాణ గ్రామా పంచాయతీ సెక్రటరి మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్టు రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు శనివారం గంగపుత్ర కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చుక్కల ప్రవీణ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులూ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గా చిలుకూరి కుమార్, జనరల్ సెక్రటరీ గా గుగులోత్ రాము నాయక్ ,అసోసియేట్ ప్రసిడెంట్ గా బొంత లెనిన్ ,కార్తీక్ , వైస్ ప్రసిడెంట్ జనావత్ సుమంత్ , మాలోత్ మోతిలాల్, జిల్లా కార్యవర్గం తో రెండు డివిజన్ల కమిటీ ఎన్నిక జరిగినట్టు తెలిపారు మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా గుగులోత్ సుందర్ నాయక్ , తోరూర్ డివిజన్ అధ్యక్షుడిగా వేద రాజేశ్వర్లను ఎన్నిక జరిగినట్టు తెలియజేశారు నూతన కార్యవర్గం తమ ఎన్నిక కు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నరేష్, రమ్య , దేవేందర్ కార్తీక్ , కుమార్ నరేష్ , జానీ పాషా తదితరులు పాల్గొన్నారు .

# దేవుడిని అడ్డం పెట్టుకొని.. గంజాయి దందా

**తొవ్వ : 5 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**



హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌లో వెలుగుచూసిన ఘటన.రోహన్ సింగ్ అనే వ్యక్తి ధూల్‌పేట్ నుంచి గచ్చిబౌలికి గంజాయి సరఫరా.ఈ విషయం తెలిసి.. అతని ఇంట్లో తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు.తప్పుదారి పట్టించేందుకు.. దేవుని ఫోటోల వెనుక గంజాయి దాచిన రోహన్.అనుమానం వచ్చి చెక్ చేయగా.. పోలీసులకు 10 కిలోల గంజాయి లభ్యం.గంజాయిని స్వాధీనం చేసుకొని.. రోహన్‌ను అరెస్టు చేసిన పోలీసులు.ఒరిస్సా నుంచి అతను గంజాయి తీసుకొచ్చినట్లు వెల్లడించిన అధికారులు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో రెయిన్ డే సెలబ్రేషన్స్




**తొవ్వ ,ప్రతినిధి , జులై 04:**
మహబూబాబాద్ పట్టణ శివారులోని నర్సంపేట బైపాస్ రోడ్ లో గల స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థినీ విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య రెయిన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ దాసరి మధు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ ప్రైమరీ పిల్లలకి వానకాలం సీజన్లో వచ్చే వర్షాలకి , వ్యాధులకి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆ సందర్భంలో పిల్లలను స్వయంగా వర్షం వస్తున్నప్పుడు కలిగే అనుభూతిని పొందేందుకు తగిన వాతావరణం సృష్టించి పిల్లల ఆనందానికి అడ్డుకట్ట లేకుండా చేశారు. కృత్రిమంగా సృష్టించిన వర్షంలో పిల్లలు గొడుగులు, రెయిన్ కోట్ తో తడుస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ %ఖ%. చంద్రమౌళి మాట్లాడుతూ స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ మహబూబాబాద్ లో నూతనంగా స్థాపించబడి పిల్లల సర్వతోముగా అభివృద్ధికి పాటుపడడంలో తమ వంతు బాధ్యతగా తరగతి గదికి కేవలం 25 మంది విద్యార్థులను తీసుకొని వారి భవిష్యత్తు నిర్మాణానికి తమ పాఠశాల టీచర్లు నిరంతరం కష్టపడుతూ పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో తమ వంతు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే ప్రతి శనివారం ఒక ఆక్టివిటీ ప్రణాళిక చేస్తూ , ఈ వారం రైనీ డే అనే కార్యక్రమం ద్వారా పిల్లల్లో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా పాఠశాలకి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ %ఖ%. చంద్రమౌళి ప్రిన్సిపల్ మధు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు లు పాల్గొన్నారు

# దేశం అభివృద్ధి చెందాలంటే విద్యారంగమే పునాది

**తొవ్వ, నర్సింహులపేట, జులై. 05**
భారతదేశంలో విద్యారంగా సమస్యల పరిష్కారమే భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం (%ఱూఖీ×%) సంఘం లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర నాయకులు బుర్ర వీరభద్రం, కెలోత్ సాయి కుమార్, శాంతి కుమార్ లు తెలిపారు. శనివారం నరసింహులపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఎర్ర దిలీప్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు బుర్ర వీరభద్రం, కెలోత్ సాయి కుమార్,శాంతి కుమార్ లు హాజరై మాట్లాడుతూ .... దేశంలో విద్యా వ్యాపారంగా కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను కాపాడుకుండా బడా కార్పొరేట్ పాఠశాలకు కొమ్ముగాస్తున్నాయని కార్పొరేట్ పాఠశాలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పి నేను ప్రమాదంలో ఉందని గత ప్రభుత్వం విద్యారంగని పట్టించుకోకుండా ఉందని కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు . ఇప్పటికైనా విద్యా శాఖకు మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటనీ వారు పేర్కొన్నారు. పెండింగ్



లో ఉన్న 8000 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని . సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని. అదేవిధంగా నరసింహులపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు కళాశాల హాస్టల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# మతసామరస్యానికి ప్రతీక మొహరం

## టీపీసీసీ మాజీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి జులై 5**
రాయపర్తి మండలం, కాట్రపల్లి గ్రామంలో..మత కలిసి దప్పు చప్పుల మధ్య భక్తిశ్రద్ధలతో పీర్ల సవర్ల ఊరేగింపులో పాల్గొని, అల్వాల చుట్టూ సామ్రాస్యానికి ప్రతికైనా మొహరం పర్వదిన వేడుకలు ఘనంగా జరుగగా స్థానిక ముస్లిం సోదరులతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,మొహరం వేడుకలను పురస్కరించుకున్నారు, అనంతరం ముస్లిం సోదరులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన..మాజీ టీపిసిసి సెక్రెటరీబిల్లా సుధీర్ రెడ్డీ అనంతరం ముస్లిం సోదరులు మరియు గ్రామస్తులతో తిరిగారు,మొహరం పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ గోచరిస్తుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ముస్లిం సోదరులందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు,గ్రామస్తులతో కలిసి మొహరం పండుగ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో మత సామ్రాస్యత ప్రతీక మొహరం పండుగ అని తెలిపారు,ఈ కార్యక్రమంలో.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మందపూరి మహేందర్,ఐ రెడ్డి ఎల్లా రెడ్డి మహమ్మద్ జలీల్, గంషావాలి,మేర యాకయ్య,వెంకన్న కాసిం, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు చేయండి

## ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ హెచ్చరిక

**వరంగల్ జూలై 5**
విద్యార్థి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల తనిఖీ కోసం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాస్టల్లో విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో మధ్యవర్తులు, దళారులను అనుమతించరాదని, వార్డెన్లు, హెడ్మాస్టర్లు ఎటువంటి మామూలు ఇవ్వకూడదని హెచ్చరించారు. నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు హక్కుగా విద్యార్థులకు అందాలన్నారు. హాస్టల్‌లో మౌలిక సదుపాయాల లోపంజులైవాడ హాస్టల్లో 400 మందికి పైగా విద్యార్థులు ఉన్నప్పటికీ తగిన వసతులు లేవని వాపోయిన హుస్సేన్ నాయక్, త్వరలో మౌలిక సదుపాయాల జాబితా అందించి వాటి ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మినరల్ వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్లు రెండు నెలల్లోపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సమస్యలపై చర్చవిద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన ఆయన, క్రీడాస్థలం, వాటర్ ప్లాంట్, ప్రొజెక్టర్లు



వంటి అవసరాలను స్వయంగా సమీక్షించి వెంటనే పరిష్కరిం చేందుకు హామీ ఇచ్చారు. హాస్టల్లో పండగ వాతావరణం కల్పించేలా ప్రతి ఆదివారం కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించారు. నిత్యం మాంసాహారం, పండ్లు వంటి న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని సూచించారు. భవిష్యత్తు కోసం బలమైన ప్రాతిపదికఇంగ్లీష్, హిందీ భాషలను ప్రాధాన్యతతో నేర్చుకోవాలని, చదువుపట్ల ప్రేమ పెంచుకోవాలని విద్యార్థులకు సూచించిన ఆయన, పోటీ శక్తితో 10/10 మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు శ్రమించాలని తెలిపారు. ఎన్‌సిసి, స్కౌట్స్, క్రీడలలో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు .క్రీడల్లో ప్రోత్సాహంకబడ్డీ, ఖో ఖో, ఆర్చరీ వంటి క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఏ ఏపీఓ వసంత్ జాదవ్, డిటిడిఓలు ప్రేమకళ, సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి దూరు ఆనంద్ త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపిక

**తొవ్వ, నర్సింహులపేట, జులై. 05**
నరసింహులపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దూర్ ఆనంద్ త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి ని ప్రధానోపాధ్యాయులు బొబ్బిలిపాటి రామ్మోహన్ రావు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

# అంగన్వాడి స్కూల్‌కు కుర్చీల వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 5**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సామాజిక సేవకులు రూప్లా నాయక్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో వివేక్ జైన్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో పాల్వంచ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లక్ష్మీప్రసన్న సిడిపిఓ చేతులమీదుగా జగన్నాధపురం సెక్టార్ రంగాపురం అంగన్వాడి కేంద్రం నందు 12 వేల రూపాయల ఆర్థిక సహకారంతో 20 కుర్చీలను అంగన్వాడి కేంద్రానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి దాసు, సెక్టార్ సూపర్వైజర్ అశోకకుమారి, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి, ఆయా మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా అధికారిని కలిసిన మద్దూర్ యూనియన్ నాయకులు

## కార్మికుల సమస్యలపై చర్చించిన ఖాజా బాబా

**భద్రాద్రి కొత్తగూడెం జులై 05**
భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా లోఅధికారిగా రాజేంద్ర బాబు ను సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ పర్సనల్ అధికారి నియమించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయనను రైల్వే మద్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ కాజా బాబా, కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖాజా బాబా మాట్లాడుతూ. బి డి సి ఆర్ సెక్షన్ నందు పనిచేస్తున్న కార్మికుల పక్షాన అనేక సమస్యలను రాజేంద్ర బాబు ముందు ఉంచారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెను వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తాన ని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, సిగ్నల్ అధికారి మునయ్య, టిఆర్డి వీరన్న,మజ్దూర్ యూనియన్ నాయకులు ,బసవరీ పుల్లయ్య, ఓం కుమార్, శంకర్, లక్ష్మణ్, మురళి, సరోజ్ కుమార్, అరుణ్, ఉదయ్ , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన కోడూరు శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట జూలై 5**
బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గంపల ( పట్నం) బాలవ్వ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంతక్రియల గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్నీ ఆదుకుంటున్న శివకుమార్ గారిని గ్రామస్తులు అందరూ అభినందించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నడిమింటి అంజయ్య బాలయ్య యాపచేట్టు బాలస్వామి వెంకటేశం పెర్ణ ఎల్లయ్య బందెల బాలస్వామి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నేడు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 05**
భద్రాద్రి జిల్లాలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటన నిర్వహించనున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రెవిన్యూ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంత ఇంటి కలలు నెరవేర్చే దిశగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇడ్ల పథకంలో భాగంగా చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మరియు ఎస్ఆర్ఆటి, మాయాబజార్, వనమా కాలని నిర్వాసితులకు ఇంటి స్థలాల లబ్ధిదారులకు ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో భారీ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. పాల్గొననున్నారు. అనంతరం లక్ష్మిదేవిపల్లి మండలంలోని సీతారాంపురం, చింతపెంటిగూడెం లలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. జిల్లా అధికారులు కార్యక్రమాలకు అవసరమైన భద్రతా మరియు సాంకేతిక ఏర్పాట్లను పూర్తిచేసినట్లు తెలిపారు.